# RAJIV GANDHI UNIVERSITY OF KNOWLEDGE TECHNOLOGIES

(A.P Government Act 18 of 2008)

## PUBLIC RELATIONS OFFICE

**Room No: 79, I-3, Administrative Block**

APIIIT- Nuzvid Campus, Krishna District, Andhra Pradesh-521202

Mail: pro@rguktn.ac.in, apro@rguktn.ac.in Mobile: 7382219873, 7989842715


Date: 30.07.2019
RGUKT, APIIIT, Nuzvid.

### నిరంతర విద్యా కార్యకలాపాలలో పరస్పర ప్రోత్సాహానికై

### ★★ ఐ.ఐ.టీ హైదరాబాదుతో MoU (అవగాహనా ఒప్పందం) చేసుకున్న ఆర్.జి.యూ.కే.టి. నూజివీడు ★★

విద్యాభివృద్ధి పరంగా పరస్పర మద్దతు, నిరంతర విద్యా కార్యకలాపాలలో పరస్పర ప్రోత్సాహం, పరిశోధనలో పరస్పర సహకారం, ఉమ్మడి పరిశోధనా కార్యకలాపాల రూపకల్పన, విద్యార్థులు మరియు అధ్యాపకుల పరస్పర మార్పిడి, పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు డాక్టరేట్ ప్రోగ్రామ్‌లలో పరస్పర సహకారాన్ని పెంచడానికి నిన్న అనగా ఆగష్టు 1 వ తేదీన ఐ.ఐ.టీ, హైదరాబాదు మరియు ఆర్.జి.యూ.కే.టి. నూజివీడుల మధ్య అవగాహన ఒప్పందం (MoU) ఏర్పాటు చేసుకోవడమైంది. ఈ అవగాహనా ఒప్పందానికి ఐ.ఐ.టీ, హైదరాబాదు నిర్దేశకులు ఆచార్య సి.హెచ్. సుబ్రహ్మణ్యం ఆర్.జి.యూ.కే.టి. నూజివీడు నిర్దేశకులు ఆచార్య డి.సూర్యచంద్రరావు గారలు తమ అంగీకారాన్ని తెలిపారు.

ఈ సందర్భంగా ఆర్.జి.యూ.కే.టి. నూజివీడు నిర్దేశకులు ఆచార్య డి.సూర్యచంద్రరావు గారు ఈ అవగాహనా ఒప్పందం ద్వారా ఒనగూరే ప్రయోజనాలను తెలుపుతూ...

- ✓ బోధనా సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి స్వల్పకాలిక/దీర్ఘకాలిక సర్టిఫికేట్ కోర్సులను నిర్వహించుకోవడంలో ఈ అవగాహన ఒప్పందం (MoU) ద్వారా పరస్పర నిరంతర మార్గదర్శకత్వం ఉంటుంది.
- ✓ ఆధునిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని కార్యశాలలు (వర్క్‌షాప్‌లు), సదస్సులు (సెమినార్లు), ప్రత్యేక ఉపన్యాసాలు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు నిర్వహించడంలో అవసరమైన సలహాలను పరస్పరం అందించుకోవడం జరుగుతుంది.
- ✓ విద్యార్థులకు శిక్షణను సులభతరం చేయడం, పరస్పర మౌలిక సదుపాయాల అభివృద్ధికి మార్గనిర్దేశనానికి ఈ అవగాహనా ఒప్పందం ఉపకరిస్తుంది.
- ✓ ఈ ఒప్పందం వలన ఆర్.జి.యూ.కే.టి. నూజివీడులో సింగిల్ బోర్డ్ కంప్యూటర్ ల్యాబ్ స్థాపన, వీడియో శాటిలైట్ లింక్ ఏర్పాటు మరియు ఇ-తరగతి గదులు, ప్రయోగశాలలు, పాఠ్యాంశాలు,

శిక్షణ & ప్లేస్‌మెంట్ మరియు లైబ్రరీ మొదలైన వాటి అభివృద్ధికి అవసరమైన సహాయం ఐ.ఐ.టీ హైదరాబాదు ద్వారా అందనుంది.

- ✓ ఈ ఒప్పందం ద్వారా ఆర్.జి.యూ.కే.టి. నూజివీడు విద్యార్థులకు ఐ.ఐ.టీ హైదరాబాదులోని అధ్యాపకుల వద్ద 15 వేల రూపాయల ఉపకార వేతనంతో సమ్మర్ ఇంటర్న్ షిప్, ఉమ్మడి మార్గదర్శకత్వంలో పరస్పర ఆసక్తి ఆధారంగా ఇంజనీరింగ్ చివరి సంవత్సర ప్రాజెక్టులను పూర్తి చేసుకునే అవకాశం కలుగుతుంది.
- ✓ పరిశోధనాశాలల్లో అత్యాధునిక పరికరాలను ఏర్పాటుకి కూడా ఈ అవగాహనా ఒప్పందం ఇతోధికంగా ఉపయోగపడుతుంది.
- ✓ అంతర్జాతీయ వేదికలపై విద్యార్థులు, అధ్యాపకులు తమ ప్రతిభను చాటుకోవడానికి ఎంతగానో ఉపయోగపడే ఈ MoU ట్రిపుల్'ఐటీల చరిత్రలో అద్భుతఘట్టమని ఇదే స్ఫూర్తితో మరిన్ని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలతో అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకోవడానికి ఆర్.జి.యూ.కే.టి. నూజివీడు ప్రాంగణం సంసిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

ఈ అవగాహనా ఒప్పందం కోసం సహాయ సహకారాలు అందజేసిన ఐ.ఐ.టీ హైదరాబాదు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు జి.వి.వి.శర్మ గారికి విశ్వవిద్యాలయం తరపున తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

ట్రిపుల్ ఐటీల చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలకబోతున్న ఈ అవగాహనా ఒప్పందం పట్ల విశ్వవిద్యాలయ CETLS డైరెక్టర్ ఆచార్య గోపాలరాజు, ఆర్.జి.యూ.కే.టి. నూజివీడు ప్రాంగణ పరిపాలనాధికారి టి.సునీల్ భగత్, డీన్ అకడమిక్స్ బండి ప్రసాద్, డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డా. నాగార్జునా దేవి, ఫైనాన్స్ ఆఫీసర్ చిరంజీవి, పి.ఆర్.వో. పావని, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తమ హర్షాన్ని తెలిపారు.

ఈ అవగాహనా ఒప్పందం కోసం కృషి చేసిన రీసెర్చ్ డెవలప్'మెంట్ విభాగ ఇన్'చార్జ్ కె.శివలాల్ గారిని, CETLS డైరెక్టర్ ఆచార్య గోపాలరాజు, నిర్దేశకులు ఆచార్య డి.సూర్యచంద్రరావు గార్లను విశ్వవిద్యాలయ కులపతి ఆచార్య కె.సి.రెడ్డి గారు ప్రత్యేకంగా అభినందించారు.

**- A.P.R.O I/c**

**RGUKT, NUZVID.**